# ఓ ప్రేమలేఖ

రచయిత:
"శశి తేజ్"

"ధీర సమీరే, యమునా తీరే...." సుబ్బులక్ష్మి కంఠం నుండి అగరు పరిమళాలు హృదయపు అంచుల్ని స్వర్గద్వారాలు సుతారంగా తాకుతున్నాయి. ఎక్కడో.... నిశ్శబ్దంగా స్వర్గద్వారాలు తెరుచుకుంటున్నాయి. యమునా నదిలా... ఆ తీరంలో యదునందనుని రమణీయ మురళీ రవ విన్యాసంలా అంతర్దేహాన్ని విరహిణిలా చుంబిస్తున్నది... కౌగిలిస్తున్నది ఆ స్వరం.

* * *

ఎక్కడ నాదం అవ్యక్త మాధుర్యాన్ని సంతరించుకుంటుందో, ఎప్పుడు స్వర పారిజాతం తన విమల నేత్రాల్ని తెరుస్తుంటుందో అక్కడ.... అప్పుడు యాదృచ్ఛికంగా నువ్వు నన్ను ఆప్యాయంగా పలకరిస్తుంటావు. నువ్వు కాని నువ్వు.... నీ నవ్వు. దానిలోని ఆరోహణావరోహణాలు ఇప్పటికీ గోదావరి తీరం దగ్గరికెళ్ళినప్పుడల్లా ఢలే నవ్వుతుంటాయి, తెల్సా? అప్పటిలాగే ప్రతి రోజు ....మన ఊళ్లో దేవుడి గుడిలో గంటలు 'ఠంగ్ ...ఠంగ్' అంటూ విరామ మెరుగకుండా నినదిస్తూనే ఉంటాయి. నువ్వు మళ్ళీ వాటినెప్పుడు స్పృశిస్తావో! రామాలయానికి దాదాపు 68 మెట్లు ఉండేవి. నీకు గుర్తే కదా! జ్ఞాపకం లేదనకు. వాటితో నీ పాద మంజీరాలు ఎన్ని రోజులు దోబూచులాడాయో సాక్ష్యమివ్వడానికి తయారుగా ఉన్నాయి. వచ్చి పోయే భక్తులతో రామచంద్రుడు బిజీగానే ఉంటున్నాడు.

ఆయన పేరులో రెండవ సగ భాగాన్ని స్ఫురింపజేసే నీ పేరు లంగరు వేసిన నావలా నా పెదాల వెనకే ఉంటుంది. అందరం ఏదో ఒకరోజు చెప్పాపెట్టకుండా ఊర్ధ్వానికి పోవలసిన వాళ్ళమే! ఆలస్యం గమనించాలనా ఒక్కమాటైనా చెప్పకుండా ఎక్కడికో.... క్షమించు. మళ్ళీ ఇక్కడికి రాగల కొంత దూరాన్ని కొలిచి నీతో పట్టుకు పోయావు....? నువ్వు....సరే వెళ్ళావు. ఆ గుడిలో-గుడిలో గంటలు, మన పాదాల తాకిడికి సగం అరిగిన ఆ మెట్లు, విరిగిన మంటపం ఇవన్నిటినీ ఎక్కడికని తీసుకెళ్ళగలవు ..? అవి మాత్రం నిత్యం నీ గురించి ఆలోచించమంటుంటాయి. మనం మిగిల్చిన ప్రాణులు మన జ్ఞాపికలుగా నిలవడంలోనే ఈ సృష్టి రహస్యం ఇమిడి వుంది.

ప్రేమికులు తత్త్వవేత్తలుగా ఏదో సమయంలో మారి తీరాలి. నీకా అనుభవం వచ్చిందో-లేదో....? నైరాశ్యం, ఆనందం ఈ రెండూ నా కిష్టమే; మొదటిది అవహించినపుడు పాత జ్ఞాపకాలు కొత్త కెరటాల్లా ఒడ్డుని చేరుతుంటాయి. ఆఁ....ఇంకో తమాషా విషయం చెప్పనా? ఆ అనుభవం అందరికీ ఒకేలా అన్పించక పోవచ్చు. ఎవరో ఇంకెవరితోనో అంటూండగా విన్నాను. "ఆమెలో అంత ఆకర్షణ ఏముందని, అభిమానించదగ్గ గొప్పదనమేముంది....ఇలా ఏవేవో ...?

నా మటుకు నాకు తెలుగు భాష వీణానాదం తోడుగా నీ స్వరం నుండి వెలువడుతున్నప్పుడల్లా, శంఖం లాంటి నీ కంఠాన్ని ఒక్కసారి మెల్లగా స్పృశించా లనిపించేది. గళమెత్తి పాడుతున్నప్పుడల్లా నీ పాట వినిపించేంత దూరం... గాలిలో తేలిపోవా లనిపించేది. ఇంకో విషయం నీకు తెల్సా? కళ్ళతోనూ నువ్వు పాడగలవు రమ్యంగా. ఆ సంగీతం ఆ పాట మధురంగా ఇంకా నాలో ప్రవహిస్తూనే ఉంది. సుదీర్ఘమైన ప్రేమలేఖగా మార్చుతున్న నీ నయనభాషని నెమరు వేసుకున్నప్పుడల్లా ఈ దూరమే శాశ్వతమైతే బాగుండు నన్పిస్తుంది. సిరాతో రాసిన లేఖని పోస్టు చేసినంత సులభం కాదు. హృదయానువాదమైన అక్షరాల్ని ట్రాన్స్‌మిట్—చేయడమంటే? అందుకే నాలో నేనే... నాకై నేనే....నీకై నేనే....ఏవేవో అక్షరాల్ని....ఇసుక కణాల్ని పేర్చుతున్నాను. భౌతికంగా ఎదురు పడినా, నువ్వు చూడలేని, నా నుండి వినలేని అలౌకిక భావాలివి. జాన్ కీట్స్‌ని అడిగినా....కృష్ణశాస్త్రిని అడిగినా చెప్పలేరు. ఇది ప్రేమలేఖే కాబట్టి....విషయానుక్రమణిక పాటించ నక్కరలేదు. ఓ సారి నువ్వు అడిగావు జ్ఞాపకం ఉందా....? "మొన్న మాట్లాడనందుకు కోపం వచ్చిందా?" అని. తల్చుకుంటే నవ్వొస్తోంది. నువ్వు కనిపిస్తేనే కోపం రిప్లేస్ అవుతుంది. అలాంటిది నీపై కోపం రావడమా....?

కమ్యూనికేషన్ గాప్ నిజమైన ఆత్మీయతకి, అనురాగానికి చిహ్నమేమో! ఏవో ఆలోచిస్తాను....ఏవో నాలో నేనే మాట్లాడుకుంటాను. తీరా నీ దగ్గర పెదవి కదలదు. మెదడు కరిగేంతవరకు నీ గురించే ఆలోచించాలని.... చేతిలో సత్తువ ఉన్నంత దాకా నీకో సుదీర్ఘమైన లేఖ వ్రాయాలని...స్వరపేటిక ఉండేంత వరకు నీ గురించి మాట్లాడాలని ఇలా చాల సామాన్యమైన కోరికలు నావి. లోకానికంతా ఇదో పిచ్చితనం. ప్రేమంటే ఓ రకమైన

# ఈ దేశంలో ఓ ఆడది

రచయిత్రి:
ఎస్. బి. రాజ్.

ఆకాశమంతా మేఘాలు ఆవరించి వున్నాయి. కారు మబ్బులు దట్టంగా ఆకాశాన్ని మరింతగా ఆవరించసాగాయి. పక్షులన్నీ గూటికి చేరేవేళ, వుద్యోగస్తులు తమ పనులు పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వచ్చేవేళ, కాంతి నిర్లిప్తంగా ఆకాశంలోకి చూస్తూ కూర్చొని వున్నది. ఆ చూపులు ప్రపంచంలోని దైన్యాన్ని అంతటిని మూట గట్టుకొని వున్నట్లు వున్నాయి. ఆ చూపులో ఏదో బాధ, దిగులు మిళితమై వున్నాయి. కాంతి అంటే కాంతే. అందరికీ వెలుగు నిచ్చేది కాంతి. తన జీవితమంతా ప్రకాశవంతంగా వుండేదే కాంతి. కానీ కాంతి జీవితం అంధకారమైంది. ఆమె జీవితంలో కాంతికే తావులేక పోయింది. చుట్టూ చీకటి. ఆ చీకటిలో కాంతిలేని, కాంతిని నోచుకోలేని ఓ అభాగ్యురాలు వెలుగుకోసం ఆశగా ఎదురుగా చూస్తున్నది. అంధకారంలో మగ్గిపోతున్న బ్రతుకుపై వెలుగు రేఖలు ప్రసరింప జేయమని ఆర్తిగా, ఆవేదనగా ప్రార్థిస్తున్నది. ఆమె యెవరో మీకు తెలుసా? అన్యాయంతో, మోసంతో, కుతంత్రాలతో కుళ్ళిపోగా, నైతికంగా దిగజారి పోయిన ఈ దేశంలో మధ్య తరగతి కుటుంబంలోని ఓ అభాగ్య జీవి. ఆశలన్నీ అణగారి పోయిన ఓ అనాధ కానీ కాంతి మెడలో పచ్చగా మెరుస్తున్న మంగళ సూత్రాలు కాంతి అనాధ కాదు అని చెప్తున్నట్టున్నాయి. కానీ ఆమె అనాధ. కాంతి కళ్ళనుండి జాలువారే ప్రతి కన్నీటి బొట్టూ ఆమె గతాన్ని త్రవ్వి చూపిస్తున్నట్లున్నాయి.

* * *

కవితా! నా పెళ్ళికి ఖచ్చితంగా రావాలి. నువ్వు రాకుంటే నేను పెళ్ళి చేసుకోను.

కాంతీ, నీ పెళ్ళికి నాకు రావాలని లేదే! మనం అనుకున్నది ఏమిటి? కట్నం తీసుకొనేవాడిని పెళ్ళి చేసుకోను, అని పట్టుబట్టావే! మా చేతకూడా వాగ్దానం చేయించావు! కానీ చివరకు నువ్వు చేస్తున్న దేమిటి? పెద్దవాళ్ళకు తల వంచి యాభై వేలకు ఒక మగవాడ్ని కొనుక్కొని నీ వ్యక్తిత్వాన్ని, ఆశయాలను చంపు కొంటున్నావే! బలి పశువులా తయారవుతున్నావు. నా మాట విని ఆ పెళ్ళి నా కొద్దు అని చెప్పవే!

కవితా!

బాధ పడకే! తన మగతనాన్ని యాభై వేలకు అమ్ముకోవడానికి సిద్ధపడ్డవాడు మనిషేనా! అతడితో సంసారం ఎలా చేస్తావే. విరుద్ధ భావాలుగల మనిషితో బ్రతకగలవా! డబ్బుపెట్టి కొన్న వస్తువు మీద వున్న అధికారం కూడా నీ భర్త మీద అంత డబ్బు యిచ్చి కొన్నా వుండదు. ప్రతి దానికి అణిగి మణిగి కాళ్ళకు ప్రదక్షిణాలు చేస్తూ, బాప్రే వూహించడానికే భయంకరంగా వుంది! ఇక నిజంగా అది జరిగితే....

కవితా! అనుకున్నవన్నీ జరుగుతాయా? ఆశయాలు ఎక్కువ కాలం నిలవవే! ఈ పెళ్ళి వద్దంటే ఎన్ని అపనిందలో తెలుసా! ఆ బాధకు ఇంట్లోవాళ్ళు బాధ పడటం నేను చూడలేను.

ఛీ ఛీ వెళ్ళిపోవే. నిన్ను నా స్నేహితురాలని చెప్పుకో డానికే సిగ్గుగా వుంది!

ప్లీజ్ కవితా! నా మాట వినవే!

పిరికిది కాదు నా కాంతి. ఆ కాంతివి నువ్వు కాదు. నీలో ఆ కాంతి లేదు. వెళ్ళు.

ఇక ఎప్పుడూ ఇక్కడకు రాకు బై-బై.

* * *

కాంతి! నన్ను క్షమించవే, నీ మనసు కష్టపెట్టాను. నీ యిష్టం వచ్చినవాడ్ని పెళ్ళి చేసుకున్నావు. నేనే తొందరపడి....

---

మానసిక దౌర్బల్యమే! ఇలా వ్రాసుకుంటూ పోతే కలంలో సిరా అయిపోవడమే తప్ప నీ ఆలోచనలు తెగవు, కల్మషం లేని పాపలా ప్రవహించే ఆ గోదారి....ఎదురుగా తెల్ల ఏనుగులా కనిపించే ఆ గుడి గోపురం, ఆ గుడి లోపలి సన్నజాజుల చెట్టు నీ గురించే మౌనంగా సంభాషిస్తుంటాయి. పాపం! ఎప్పుడు నే కనిపించినా తమ గోడు బోసు వెళ్ళబోసుకుంటుంటాయి. ఆ విరిగిన మంటపాన్ని ఎప్పుడు పునరుద్ధరిస్తారో సరిగ్గా తెలీదు. నువ్వు వచ్చేంత దాకా నాతో పాటు ఆ మెట్లు, గుంటలు, గోదారి, ఆ విరిగిన మంటపం నీ కోసం వేయి కళ్ళతో కాకపోయినా, ఉన్న రెండు కళ్ళనే జెండాల్లా రెపరెప లాడించుతుంటాయి.

ఇక ఉంటాను.

నీ

"అరవింద్"